# తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీయట్ విద్యామండలి

## ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం

# ద్వితీయ భాష – తెలుగు : భాగం – II

## మాదిరి ప్రశ్నపత్రం

**సమయం : 3 గంటలు** **మార్కులు : 100**

**సూచన : 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.**

**I.** కింది పద్యాలలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి. (1 × 8 = 8)

1. 'సారపు ధర్మమున్ విమల సత్యముఁ బాపముచేత బొంకుచేఁ
బారముఁ బొందలేక చెడఁ బాఱినదైన యవస్థ దక్షు లె
వ్వార లుపేక్ష సేసి రది వారల చేటగుఁగాని ధర్మని
స్తారక మయ్యు సత్యశుభ దాయక మయ్యును దైవ ముండెడున్.'

2. గగన ధునీ నిపాతము జగత్ప్రభుఁడైన త్రిలోచనుఁడు స
ర్వగుఁడు సహింపఁజాలు ననవద్య తపోమహిమన్ బ్రసన్నుఁ జే
యఁగఁదగు, నాతనిం; గరుణ నాతఁడు మేలని పల్కినన్ సురా
పగ తదుదగ్ర మస్తకముపైఁ బడుఁ దత్క్షణమంద భూవరా!

**II.** కింది వాటిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. సిద్ధప్ప జ్ఞానబోధలోని నీతులు వివరించండి.
2. దుందుభి గొప్పతనాన్ని తెలుపండి.

**III.** కింది వాటిలో **ఒక ప్రశ్నకు** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1 × 6 = 6)

1. కాకి మృగాన్ని రక్షించిన విధం తెలియజేయండి.
2. గోల్కొండ కోట ప్రత్యేకతను వర్ణించండి.

**IV.** కింది వాటిలో **రెండు ప్రశ్నలకు** 15 పంక్తులలో సమాధానం రాయండి. (2×4=8)

1. ముద్దు రామకృష్ణయ్య గారి సంకల్పం తెలుపండి.
2. ఇంగ్లండులో రామకృష్ణయ్య విద్యాభ్యాసం ఎలా ప్రారంభమైంది?
3. ముద్దు రామకృష్ణయ్య సముద్ర ప్రయాణ అనుభవాలు వివరించండి.
4. రామకృష్ణయ్య విదేశీయాత్రకు పాస్‌పోర్టు ఎలా లభించింది?

**V.** కింది వాటిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. సుచరితక్రమమిప్పుడు తప్పనేటికిన్
2. నుతింపఁగా సకలదైవతకోటులకైన శక్యమే
3. ఎవరికుందే నీ పాట వినే తీరిక
4. కట్నకానుకుల పంటవయి నిండాలె

**VI.** కింది వాటిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2 × 3 = 6)

1. వివాహం విద్యానాశాయ
2. ప్రథమ ప్రయత్నం విఫలమైంది
3. సిగ్గుతో నా బాధను ఎవరికీ చెప్పుకోలేదు
4. నా జాతికి నా వలన పాడుమాట రానివ్వను

**VII.** కింది వాటిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. భరతవంశం గొప్పతనం తెలుపండి.
2. 'కోపమంత చేదు ఫలము లేదు' వివరించండి.
3. దుందుభితో కవులకున్న సంబంధాన్ని తెలుపండి.
4. కోకిల ఎక్కడ ఉంది? దాని పాటకు స్పందన ఎలా ఉంది?

**VIII.** కింది వాటిలో **రెండింటికి** సంగ్రహ సమాధానాలు రాయండి. (2 × 2 = 4)

1. తెలుగు సాహిత్యచరిత్రలో తెలంగాణ ప్రాంత విశిష్టత ఎట్టిది?
2. జానపదసాహిత్య పరిశోధనలో బిరుదురాజు ముద్ర ఎట్టిది?
3. భుజకీర్తులు, కిరీటాల తయారీ ఎలా జరిగేది?
4. 'సృజనాత్మకత' ఎలా పెంపొందుతుంది?

**IX.** కింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. తిక్కన ఎవరి ఆస్థాన కవి?
2. గంగను శిరస్సుపై ఎవరు ధరించారు?

3. వరకవి సిద్ధప్ప ఎప్పుడు జన్మించాడు?
4. జాతి వికాసానికి జీవగఱ్ఱ ఏది?
5. కోకిల ఎలాంటి ఉత్తేజాన్నిస్తుంది?
6. ధవళపారావతం అంటే ఏమిటి?
7. 'ఆడపిల్లలంటెనే' పాఠ్యభాగం ఏ సంకలనంలోనిది?
8. బ్రతుకు పండేది ఎప్పుడు?

**X.** కింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. నీతిచంద్రికకు ఆధార గ్రంథాలేవి?
2. దేవులపల్లి రామానుజరావు స్వగ్రామం ఏది?
3. పరిణతవాణి పేరుతో ప్రసంగాలు ఏర్పాటుచేసిన సంస్థ ఏది?
4. భాగ్యనగర నిర్మాత ఎవరు?
5. భూపాలరావుకు తెలిసిన భాషలను పేర్కొనండి.
6. "అలాయి-బలాయి" ఎప్పుడు తీసుకుంటారు?
7. "భారతదేశపు మిస్సైల్ మ్యాన్" అని ఎవరికి పేరు?
8. సృజనాత్మకత ఎక్కడినుండి ప్రభవిస్తుంది?

**XI.** కింది వాటిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.
(1 × 6 = 6)

1. ఉత్పలమాల    2. ఆటవెలది    3. మత్తేభం

**XII.** కింది ప్రశ్నలలో **ఆరింటికి** ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. 'గురువు' అనగానేమి?
2. పద్యాలు ప్రధానంగా ఎన్ని రకాలు?
3. 'ఉత్పలమాల'లో వచ్చే గణాలు ఏవి?
4. 'చంపకమాల'లో వచ్చే గణాలు ఏవి?
5. 'ఉత్పలమాల'లో ఎన్నవ అక్షరం యతిస్థానం?
6. ఇంద్రగణాలు ఎన్ని?
7. కందపద్యంలో ఆరవగణంలో వచ్చే గణాలు ఏవి?
8. సీస పద్యానికి అనుబంధంగా ఉండే పద్యాలు ఏవి?

**XIII.** కింది వాటిలో **ఒక దానికి** లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.
(1 × 6 = 6)

1. ఛేకానుప్రాస    2. అతిశయోక్తి    3. రూపక

**XIV.** కింది ప్రశ్నలలో ఆరింటికి ఒక వాక్యంలో సమాధానం రాయండి. (6 × 1 = 6)

1. శబ్దాలంకారాలు అనగానేమి?
2. 'యమకం' అనగానేమి?
3. 'ఉపమేయం' అనగానేమి?
4. 'ఉత్ప్రేక్ష' అనగా అర్థం ఏమిటి?
5. 'అతిశయోక్తి' అనగానేమి?
6. 'ఆ నగరంలోని మేడలు ఆకాశాన్నంటుచున్నవి' ఏ అలంకారం?
7. ఉపమావాచకాలు ఏవి?
8. 'దుఃఖపుటగ్ని' ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

**XV.** ఈ కింది విషయాన్ని 1/3 వంతు సంక్షిప్తీకరించండి. (1 × 6 = 6)

ప్రకృతిసిద్ధంగా జరిగే పరిణామక్రమంలో ప్రకృతి చేసుకునే ఎంపిక గురించి చార్లెస్ డార్విన్ వివరిస్తూ మానవజాతి ఆవిర్భావం గురించి మనం విభిన్నంగా ఆలోచించేటట్టు చేశాడు. విద్యుచ్ఛక్తి కనుగొనడం ద్వారా థామస్ ఆల్వాఎడిసన్ సైన్సుకూ, టెక్నాలజీకి చెందిన ప్రతి రంగాన్ని సమూలంగా మార్చివేశాడు. దక్షిణాఫ్రికాలో జాతి విచక్షణతకు వ్యతిరేకంగా తన అహింసా ధర్మ ఉద్యమాన్ని ప్రారంభించిన మహాత్మాగాంధి అహింస ద్వారా భారతదేశాన్ని బ్రిటిష్ పాలననుండి విడిపించి స్వాతంత్ర్యాన్ని సంపాదించాడు. 20వ శతాబ్దానికి చెందిన ఈ మూడు ప్రధాన సంఘటనలు సృజనాత్మక ఆలోచనల ఫలితాలు.

**XVI.** (అ) కింద పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని విద్యార్థి ప్రిన్సిపాల్‌ల మధ్య సంభాషణను రాయండి. (1 × 5 = 5)

(ఆదాయపత్రం-దరఖాస్తు-జతపరుచు-తహశీల్దార్-ఉపకారవేతనం)

(ఆ) కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి. (5 × 1 = 5)

1. నామవాచకానికి గల మరోపేరు ఏమిటి?
2. అవ్యయానికి ఒక ఉదాహరణ రాయండి.
3. 'ఎప్పుడు' అన్నది ఏ భాషాభాగం?
4. 'రాము గ్రంథాలయానికి వెళ్ళాడు' వాక్యంలోని క్రియ ఏమిటి?
5. 'వీడు అబద్ధాలకోరు' వాక్యంలోని 'వీడు' అన్నది ఏ భాషాభాగం?

* * * * *